# కరెంట్ మీటర్

**1** ప్రపంచ ప్రసిద్ధ కాస్ట్యూమ్ ఫ్యాషన్ షో 'మెట్ గాలా 2024' వేడుకల్లో కార్పెట్ మీద నడిచిన తొలి భారతీయ పురుష ఫ్యాషన్ డిజైనర్‌గా వార్తల్లో నిలిచిన వ్యక్తి ఎవరు?

**2** ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'టైటానిక్' చిత్రంలో నౌక కెప్టెన్ ఎడ్వర్డ్ స్మిత్ పాత్ర పోషించిన హాలీవుడ్ నటుడు మే 5న మరణించాడు. టైటానిక్‌తోపాటు లార్డ్ ఆఫ్ ద రింగ్స్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆ నటుడు ఎవరు?

**3** బ్రిటన్ రాజధాని లండన్ నగరానికి మేయర్‌గా పాకిస్తాన్ సంతతి వ్యక్తి వరుసగా మూడో సారి ఎన్నికయ్యారు. లేబర్ పార్టీకి చెందిన ఆ నాయకుడు ఎవరు?

**4** ఏవైనా ప్రత్యేక దినాల్లో ప్రఖ్యాత సెర్చ్ ఇంజన్ గూగుల్ హోంపేజీని ప్రత్యేకంగా రూపొందిస్తారు. దీన్నే డూడుల్ అని పిలుస్తారు. మే 4వ తేదీన గూగుల్ డూడుల్‌గా భారతదేశానికి చెందిన మొదటి మహిళ ప్రొఫెషనల్ రెజ్లర్ చిత్రాన్ని రూపొందించారు. ఆమె పేరేంటి?












**5** 35ఫొటో.ప్రొ సంస్థ 2024 ఏడాదికి ప్రపంచవ్యాప్తంగా ఎంపికచేసిన వంద అత్యుత్తమ ఛాయాచిత్రాల్లో హైదరాబాద్‌కు చెందిన వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ తీసిన మచ్చల గుడ్లగూబను వేధిస్తున్న నల్లడ్రోంగో చిత్రమూ ఉంది. దీన్ని ఎవరు తీశారు?







**6** ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలైన సమాజ సేవకురాలిగా గుర్తింపు తెచ్చుకుని పదకొండేండ్లకే ఓ తెలుగు చిన్నారి గౌరవ డాక్టరేట్ పొందింది. ఐక్యరాజ్య సమితి గ్లోబల్ పీస్ కౌన్సిల్ గౌరవ డాక్టర్ అందుకున్న ఆ బాలిక ఎవరు?

**7** దుబాయి నుంచి ముంబయికి ప్రయాణిస్తూ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మహిళా దౌత్యవేత్త ఒకరు బంగారం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. తన పదవికి రాజీనామా సమర్పించిన ఆ అధికారి ఎవరు?

**8** చందమామ ఉపరితలం నుంచి మట్టి నమూనాలను తీసుకుని తిరిగి భూమికి తెచ్చే ఉద్దేశంతో చైనా దేశం ఇటీవల ఓ అంతరిక్ష ప్రయోగం చేపట్టింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన ఆ ల్యాండర్ పేరేంటి?

**9** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా రసాయన ఆయుధాలను వాడుతున్నట్టు అమెరికా ఆరోపించింది. ఉక్రెయిన్ సైన్యాలను తరమడానికి రష్యా ఉపయోగిస్తున్నట్టుగా చెబుతున్న ఆ క్రిమిసంహారక మందు ఏది?

**10** ప్రముఖ ఇమిగ్రేషన్ కన్సల్టెన్సీ సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ చేసిన సర్వేలో ప్రపంచంలో అత్యంత ఎక్కువ మంది కోటీశ్వరులు ఉన్న నగరంగా ఏ నగరం తొలిస్థానం దక్కించుకుంది? మనదేశంలో ఏ నగరంలో ఎక్కువ మంది కోటీశ్వరులు ఉన్నారు?

### జవాబులు

1. సబ్యసాచి ముఖర్జీ
2. బెర్నార్డ్ హిల్ (79 ఏండ్లు)
3. సాదిఖ్ ఖాన్
4. అమెజాన్ ఆఫ్ అలీగఢ్‌గా పేరుగాంచిన హమీదా బాను
5. హరి కె పాటిబండ
6. కలశ నాయుడు
7. ఆఫ్ఘనిస్తాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్దక్
8. చాంగే– 6
9. క్లోరోపిక్రిన్
10. న్యూయార్క్ (3,49,000 మంది), మనదేశంలో ముంబయి (58,800 మంది)